నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
బుధవారం | 20 మార్చి 2024 | పేజీలు 10

# ప్రమాదం అంచున పది విద్యార్థుల ప్రయాణం

బస్సులు లేక ఆటోల్లో ప్రయాణం...ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు... పట్టించుకోని అధికారులు

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. అయితే ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం విద్యార్థులకు ఉపయోగపడటం లేదు. ఇందుకు కారణం గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. విద్యార్థులు పరీక్షకు ఎక్కడ ఆలస్యం అవుతుందో అని సరైన రవాణా సౌకర్యం లేదు. దీంతో ప్రమాదమని తెలిసినా కిక్కరిసిన ఆటోలలోనే ప్రయాణించాల్సిన దుస్థితి ఉంది. చదువు కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం పట్టణాలకు, ఇతర ప్రాంతాలకు ఎంతోమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్తుంటారు. వారికి సరైన బస్సు సౌకర్యంలేక ఆటోలనే ఆశ్రయిస్తుం టారు. ప్రైవేటు వాహనదారులు నిబంధనలు గాలికివదిలి పరిమితి కి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వా హనాలను నడుపుతున్నారు. ఫలితంగా రోజూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జ రుగుతూనే ఉన్నాయి.



దొరవారిసత్రం, మేజర్ న్యూస్

4లో..

## నోడల్ అధికారులు ఎన్నికల విధులపై
# పూర్తి అవగాహన కలిగి ఉండాలి




మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**

నోడల్ ఆఫీసర్లు కు కేటాయించిన విధుల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం డిఆర్డిఏ సమావేశం హల్ నందు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ చిత్తూరు నియోజకవర్గం ఆర్ ఓ. పి. శ్రీనివాసులు,డిఆర్ ఓ.బి.పుల్లయ్యలతో కలసి 2024 సార్వత్రిక ఎన్నికల్ నిర్వహణకు ఏర్పా టు చేసిన వివిధ రకాల నోడల్ ఆఫీసుర్లు వారి సహాయక సిబ్బంది ఎన్నికల లో నిర్వహించ వలసిన బాద్యతల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

2లో..

## నోడల్ అధికారులు
# పూర్తి అవగాహనతో సమర్థవంతంగా నిర్వహించాలి



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డా.లక్ష్మీశ**

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్**

నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల అధికారికి కళ్ళు చెవులు వంటి వారని, సార్వత్రిక ఎన్నికలు - 2024 కు షెడ్యుల్ విడుదల అయిన నేపథ్యంలో నోడల్ ఆఫీసర్లు వారికి కేటా యించిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు మర్థవంతంగా నిర్వహిం చాల ని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు సా ర్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణ విధులు కేటాయిం చబడిన నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

2లో..

## బియ్యపు 2024లో
# సత్తా చాటేనా..?

తార స్థాయికి చేరిన సొంత పార్టీలో అసంతృప్తులు
వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న జేడీఎస్ అభ్యర్థి
అసంతృప్తిలో ఓటర్లు తిరుగుబాటుకు సన్నాహాలు..
అనుచరుల కనుసన్నల్లో ప్రభుత్వ డీకేటి భూముల కబ్జా, ఇసుక మాఫియా ఆరోపణలు
శ్రీకాళహస్తి ఆలయ ఆదాయానికీ పరోక్షంగా గండి కొడుతున్నట్లు విమర్శలు..

2024 ఎన్నికల్లో శ్రీకాళహస్తి వైసిపి ఎమ్మెల్యే సత్తా చాటేనా ? అన్న అనుమానాలు సొంత పార్టీ వ్యక్తుల నుండి, పలువురు నియోజకవర్గ ఓటర్ల నుండి వ్యక్తమవుతోంది. ఆ నియోజకవర్గ ప్రజలు, మహిళలు మేధావి వర్గం ప్రతిపక్షాల నేతల నుంచి వినిపిస్తున్న సమాచారం మేరకు... శ్రీకాళహస్తి నియోజకవర్గం లో 2014లో జరిగిన ఎన్నికల తిరిగి రిపీట్ కానున్నాయన్న వాదనలు నియోజకవర్గంలో భాహటంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీల పొత్తుతో వైసీపీ ఎమ్మెల్యే కి ఆయన అనుచరులకి చెమటలు పడుతున్నట్లు సమాచారం అందుతుంది. ఒకపక్క బియ్యపు మరోపక్క అనుచరుల కనుసన్నల్లో ప్రభుత్వ డీకేటి భూములు కబ్జాకు గురవుతున్నాయని అలాగే ఇసుక మాఫియాగా వారు మారారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చివరికి శ్రీకాళహస్తి శివాలయ ఆలయానికి వచ్చే ఆదాయానికి కూడా ఆయన అనుచరులు గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్

2లో..




# అభ్యర్థులకు దబిడి దిబిడే...




పోలింగ్ డే ఆలస్యం కావడంతో ఆర్థిక భారం... లెక్కకు మించి అప్పులు చేయాల్సిన పరిస్థితి...
భోషాణాలు భోజనాలకే ఖాళీ అవుతాయన్న ఆందోళన...
అదనంగా డబ్బు మద్యం పంపిణీ...
రోజుకు రూ. 10 లక్షల నుండి రూ. 25 లక్షల పై మాటే ఖర్చు..

( తిరుపతి, మేజర్ న్యూస్)

2024 సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయని ఎదురుచూసిన నేతలు ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం పోలింగ్ డే ఆలస్యం కావడమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అసలు విషయానికొస్తే రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు రెండవ విడతలో జరుగుతాయని అందరూ భావించారు. అయితే ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ ఆలస్యంగా విడుదల చేస్తూ ఎన్నికలను నాలుగవ విడతలో మే 13వ తేదీన నిర్వహించనున్నారు. దీంతో అభ్యర్థులు తలలు పట్టుకోవాల్సి వస్తుంది. నేటికీ సరిగ్గా నెలరోజుల తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలయితే.. ఆ తర్వాత 24 రోజుల అనంతరం ఎన్నికలు జరగనున్నాయి. అంటే 54 రోజుల పాటు అభ్యర్థులు కధనరంగంలో ఉండాల్సిందే. ఈసారి ఎన్నికలలో అన్ని పార్టీలకు విజయం కంపల్సరీ కావడంతో కరెన్సీ కష్టాలు తప్పేలా లేవు.

ఉమ్మడి తిరుపతి,,చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గం ప్రత్యేకమే. అక్కడి పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎన్నికల వ్యయంలో కూడా ఆయా నియోజకవర్గాల్లో వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. ఓటుకు నోటు విషయం అటుంచితే.. 54 రోజులపాటు పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రచారానికొచ్చే జనాలను మెయింటెన్ చేయడం అంత ఈజీ కాదు. ఖర్చులన్నీ తడిసి మోపెడవుతున్నాయి. ఓ పక్క సీటు కన్ఫామ్ అయిందన్న ఆనందం.. మరొకక్క పోలింగ్ డే ఆలస్యమైందన్న ఆందోళన అభ్యర్థుల్లో కనిపిస్తోంది. 54 రోజులపాటు వీరందరినీ మెయింటైన్ చేయాలంటే భోషాణాలు భోజనాలకే (మధ్య మధ్యలో నాన్ వెజ్, మూడు పూటల భోజనాలు, టిఫిన్లు, కాఫీలు టీలు, వేసవి కావడంతో వాటర్ ప్యాకెట్లు వాటర్ బాటిళ్లు షరబత్తులు జూసులు) ఖాళీ అవుతాయి..ఇక డబ్బు, మద్యం పంపిణీ, రవాణా వాహనాల ఖర్చులు ఎలా చేయాలని జేబులు తడుముకు ంటున్నారు.

మిగతా 2లో



# నరేంద్ర మోడీ దేశానికి అవసరం...

**మోహన్ బాబు విశ్వవిద్యాలయం చాన్సలర్ ఎం మోహన్ బాబు**

**చంద్రగిరి, మేజర్ న్యూస్...**దేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో అవసరమని సినీ నటుడు మోహన్ బాబు విశ్వవిద్యాలయం చాన్సలర్ ఎం మోహన్ బాబు అభిప్రాయపడ్డారు.

మిగతా 2లో



మొదటిపేజీతరువాయి....

## బియ్యపు 2024లో సత్తా చాటేనా..?

అంతేకాకుండా శ్రీకాళహస్తి ఆలయానికి వచ్చే ప్రత్యక్ష హుండీ ఆదాయాలు పక్కన పెడితే పరోక్షంగా జరిగే ప్రోటోకాల్ ఇతర లావాదేవీల వల్ల వచ్చే ఆదాయంతో పార్టీ కార్యకలాపాలకు వారి అనుచరుల పార్టీ ఇన్చార్జిల జీతభత్యాలు, బర్తడే వేడుకలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అనుచరుల ఆదాయం కొనసాగుతుందని విశ్వసనీయ సమాచారం. ఒకపక్క వైసీపీ ఎమ్మెల్యే మరోపక్క ఆ యన అనుచరుల ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోతుందని 2024 ఎన్నికల్లో బియ్యపుకు తగిన బుద్ధి చెప్పాలి అనే ఆలోచనలో ఆ నియోజకవర్గ ప్రజలు ఉన్నారు అని తెలిసింది. మరో పక్క 2014 ఎన్నికల్లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేతిలో వైసీపీ ఎమ్మెల్యే ఓటమి పొందారని ఆ ఎన్నికలే తిరిగి రిపీట్ అయ్యే అవకాశం కనిపిస్తుందని వారి నుంచి వినిపిస్తున్న మాటలు. వైసీపీ ఎమ్మెల్యే కబ్జాలు ఆయన అనుచరులు చేస్తున్న ఆగడాలపై నిత్యం ఇటు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి మరోపక్క జనసేన నాయకురాలు వినుత ఇంకోపక్క బిజెపి నేత కోలా ఆనంద్ ముగ్గురు నిత్యం వైసీపీ ఎమ్మెల్యే పై విమర్శన ఆస్త్రాలు సంధిస్తున్న విషయం అందరికీ విధితమే. ఈ మూడు పార్టీల పొత్తు కలయికతో వారి బలాల నడుమ ఎమ్మెల్యే ఉక్కిరి బిక్కిరి అయ్యే అవకాశం కనిపిస్తుందని ఈసారి ఎన్నికలు వైసీపీ ఎమ్మెల్యేకు కాస్త వ్యతిరేకంగా ఉంటాయని వారి నుంచి వినిపిస్తున్న మాటలు. 2024 ఎన్నికల్లో ఏ పార్టీకి ఎంత బలం ఉందో ఏ పార్టీ అభ్యర్థి శ్రీకాళహస్తిని యోజకవర్గ ప్రజల మన్నలను పొందుతారో కొద్ది రోజుల్లో తేలనుంది.

### అభ్యర్థులకు దబిడి దిబిడే...

లెక్కకు మించి అప్పులు చేయాల్సి వస్తుందని సన్నిహితుల వద్ద వాపోతున్నారు. 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ నియోజకవర్గాల్లో అభ్యర్థులకు రోజుకు కనీసం రూ. 10 లక్షల నుండి రూ. 25 లక్షల వరకు చేతి చమురు విడగనుంది. ఏదేమైనా ఉమ్మడి అనంత జిల్లాలో అభ్యర్థులకు 2024 సార్వ త్రిక ఎన్నికలు తీవ్ర ఆర్థిక భారాన్ని తీసుకొచ్చాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

### నరేంద్ర మోడీ దేశానికి అవసరం...

32వ శ్రీ విద్యానికేతన్ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల గురించి తాను మాట్లాడదలచుకోలేదని చెప్పారు. అయితే దేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవసరం కాబట్టి మోడీని గెలిపించే బాధ్యత మనపై ఉందన్నారు. తాను చాలాసార్లు కలిసినప్పుడు నరేంద్ర మోడీ ఆలోచనలు దేశానికి ఉపయోగపడే విధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో రెండు పార్టీలు ఇచ్చే డబ్బులు అవినీతి ద్వారా సంపాదించిందేనని, అవి మన డబ్బు లేదని ఆ డబ్బులు తీసుకోవడంలో ఎటువంటి తప్పు లేదని ఆయన స్పష్టంగా తెలిపారు. అయితే మనకు ఇష్టం వచ్చినవారికి, మనకు మేలు చేసే వారికి ఓటు వేయాలని ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన విషయాలు ఇక్కడ మాట్లాడకూడదని, ఒక నిమిషం మాట్లాడవలసి వచ్చిందని ఆయన అన్నారు.

# వైసీపీలో చేరిన నాయుడుపేట వ్యాపారస్తులు



**నాయుడుపేట మేజర్ న్యూస్..** నాయుడుపేట పట్టణంలోని సుమారు 100 మంది వ్యాపారస్తులు వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి. సంజీవన్న యువసేన అధ్యక్షులు పొట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో భగవాన్ రాందేవ్ కమ్యూనిటీ థాంక్యూ సభ్యులు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సమక్షంలో మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వారికి వైసిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మీ అందరికీ అందుబాటులో ఉంటానని, రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనంతరం వ్యాపారులను పార్టీలోకి తీసుకువచ్చిన పొట్లపూడి రాజేష్ ను ఎమ్మెల్యే సంజీవయ్య అభినందించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమం అభివృద్ధి కొనసాగుతుం దనిఅన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పోటీలో ఉన్న తనను ఆశీర్వదించి గెలిపించాలని చేతులు జోడించి కో రారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ రఫీ, స్టాలి న్,దేవతా గోపి,బాలకృష్ణ, నాగార్జున రెడ్డి, సోల్లేటి మోహన్, సోల్లేటి రమేష్, భగవాన్ రాందేవ్ కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## జీవకోన యువతతో పసుపులేటి భేటీ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**ఎన్నికల కోడ్ ప్రకటించడంతో తిరుపతిలో రోజురోజుకి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం తిరుపతి నగర పరిధిలోని జీవకోన యువతీతో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపురెడ్డి హరిప్రసాద్ బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మనకు సైనికుడిలా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం మనమందరం యుద్ధం చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో డబ్బు కోసం కాదు మన భావితరాల కోసం మనం యుద్ధం చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకుడిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ముందుగా పసుపులేటి హరిప్రసాద్ కు యువత ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీవకోన యువత పాల్గొన్నారు.

# ఎస్వీయూలో ఘనంగా ప్రపంచ సోషల్ వర్క్ డే దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**మార్చి 19 ప్రపంచ సోషల్ వర్క్ డే ను విభాగాధిపతి ప్రొఫెసర్ టి.చంద్రశేఖరయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్వీ యూలో పాపులేషన్ స్టడీస్ మరియు సోషల్ వర్క్ విభాగంలో వరల్డ్ సోషల్ వర్క్ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.పద్మనాభం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పనిచేస్తూ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని మనిషికి మనిషి తోడుగా ఉండాలని సూచించారు. మానవ సంబంధాలను పెంపొందించుకో వా లి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, జీవన విధా నం, అలవాట్లు సమాజసేవ ప్రాముఖ్య త ను గురించి వివరించారు. సోషల్ వర్క్ కోఆ ర్డినేటర్ ప్రొఫెసర్ సాయి సుజాత మాట్లాడుతూ ప్రపంచ సోషల్ వర్క్ దినోత్సవం ప్రాముఖ్యత ప్రస్తుత ప్రపంచంలోని సామాజిక సమస్యలు కారణాలు వాటిని గురించి తొలగించుకోవ డంలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలు మరియు సో షల్ వర్క్ విద్యార్థుల పాత్రను గురించి వివరిం చారు. టాటా ట్రస్ట్ స్వీకార్ తిరుపతి ప్రోగ్రాం మేనేజర్ హేమంత్ కుమార్ ప్రసంగిస్తూ క్యాన్సర్ కు సంబంధించిన అంశాల గురించి వివరించడమైనది. తర్వాత వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్ వి యు క్యాంపస్ స్కూల్, ఎస్ వి యు ఐఏఎస్ఈ, పాపులేషన్ స్టడీస్, సోషల్ వర్క్ విద్యార్థులు, అధ్యాపకులు కేవీ సునీల్ కుమార్, ఎం. రీనా, డి. కోదండరామిరెడ్డి, పార్థసారథి, శివప్ప, నాన్ టీచింగ్ పాల్గొన్నారు.

### సినీ నటుడు ఎం.మోహన్ బాబుకు
## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పనబాక బ్రదర్స్



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ సినీ నటుడు డాక్టర్ ఎం.మోహన్ బాబుకు నాయుడుపేటకు చెందిన పనబాక బ్రదర్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మోహన్ బాబు జన్మదినం సందర్భంగా శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనబాక గంగ బాబు,పనబాక గంగరాజు లు మోహన్ బాబుకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మోహన్ బాబు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. అలాగే సినీ నటుడు మంచు మనోజ్ కు వారు శాలువాలు కప్పి సన్మానించారు. 222

మొదటిపేజీతరువాయి....

## నోడల్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు 24 వివిధ రకాల నోడల్ ఆఫీసుర్లు ఏర్పాటు చేయడం జరిగిందని సంబందితా టిమ్కు సహాయక సిబ్బందిని కేటాయించడం జరిగిందని, టిమ్స్ కు సంబందించిన నోడల్ ఆఫీసుర్లు కు కేటాయించిన విధుల నిర్వహణ పై పూర్తి అవగాహన చేసుకొని పని చేయాలన్నారు. ఈ నెల 16 ఎన్నికల షెడ్యుల్ రావడంతో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఆములలో ఉందన్నారు. ఇందులో భాగంగా మీడియా మేనేజ్మెంట్, సోషల్ మీడియా, ఫిర్యాదులు, యం సి సి 1950 కాల్ సెంటర్ యన్ జి ఎస్ పి , రిక్వెస్ట్ అండ్ పర్మిషన్, రిపోర్ట్స్, మ్యాన్ పవర్, ఎలాక్టోరల్ రోల్స్ ఎపిక్ కార్డ్స్, పోలింగ్ స్టేషన్స్, ట్రైనింగ్, పోస్టల్ బ్యాలట్, మెటీరీయల్ ప్రొక్యూర్మెంట్, ట్రాన్స్ పోర్టేషన్, కమ్యూనికేషన్, ఎన్నికల పరిశీలకులు, ఎక్స్పెండిచర్, స్వీప్, లా అండ్ ఆర్డర్, ఈవిఎం లు, నామినేషన్స్, పోల్ డే అరేంజ్మెంట్స్ టిమ్స్, విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. నోడల్ అధికారులు, తమకు కేటాయించిన సిబ్బంది ఎన్నికలు ముగిసే వరకు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉంటూ విధులను సక్రమనగా నిర్వర్తించాలన్నారు. ప్రతి టీం నోడల్ అధికారి, వారి సహాయక సిబ్బంది ఎన్నికల నియమావళిని ద్రుష్టి లో పెట్టుకొని విధులు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్లో వివిధ రకాల టిమ్స్ నోడల్ అధికారులు సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న సంబంధిత టిమ్స్ అధికారులతో సమన్వయం చేసుకుని విధులు నిర్వహించాలన్నారు. రిపోర్టులు చేసి తయారీ ఆర్ఓల ద్వారా నిర్దేశిత సమయంలోగా జిల్లా ఎన్నికల అధికారికి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ రకాల నోడల్ ఆఫీసుర్లు,సహాయక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నోడల్ అధికారులు
#### పూర్తి అవగాహనతో సమర్థవంతంగా నిర్వహించాలి

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో నోడల్ ఆఫీసర్లు వారికి కేటాయించిన విధులపై ఒక పక్కా ప్రణాళికతో అవగాహన కలిగి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఇందుకొరకు వారికి కేటాయించిన సంబంధిత అంశంపై పీపీటి తయారీతో ఏర్పాట్లు సన్నద్ధతగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు కావలసిన సిబ్బంది కేటాయింపు మ్యాన్ పవర్ నోడల్ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి ఇంతవరకు ఇచ్చిన వాటిపై నివేదిక, మెటీరియల్, ట్రాన్స్ పోర్ట్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్, లా అండ్ ఆర్డర్, ఈవిఎం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్పెండిచర్, బ్యాలెట్ పేపర్స్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఎలెక్టోరల్ రోల్స్, ఓటరు హెల్ప్ లైన్, అబ్జర్వర్స్, మీడియా, సక్షం నోడల్ అధికారి తదితర విభాగాలలో నోడల్ ఆఫీసర్లుగా విధులు కేటాయించబడిన అధికారులందరూ ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతగా అప్రమత్తంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహణలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల హ్యాండ్ బుక్ మేరకు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధులను అంకిత భావంతో బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ నోడల్ ఆఫీసర్లు, ఎలక్షన్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదాన శిభిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎ.రంగంపేటలోని శ్రీవిద్యానికేతన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ప్రిన్సిపల్ డా ప్రతిమ అభ్యర్ధన మేరకు మంగళవారం స్వచ్ఛంద రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిభిరంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. శిబిరం ఏర్పాటుకు సహకరించిన స్విమ్స్ ఉపకులపతి డా ఆర్.వి.కుమార్ కి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రతిమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిభిరానికి బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 115 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా 100 మంది వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ డా ప్రవీణ్, డా జయశ్రీ, నర్సింగ్ సిబ్బంది ఇందిరమ్మ, ఢిల్లీ, టెక్నిషియన్స్ వరలక్ష్మి, అనిత, ఎం.ఎస్.డబ్ల్యూ, బి.శ్రీదేవి, ఎం.ఎల్.టి. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎన్నికల నియమావళిని
## అందరూ పాటించాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**ఎన్నికల నీమావళిని ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని మండల నోడల్ అధికారి లక్ష్మీపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలు అయినా దృష్ట్యా మండలంలో ఉన్న పార్టీకి చెందిన జండాలను తొలగించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో సమావేశాలు ఏర్పాటు చేసేటప్పుడు తప్పనిసరిగా అనుమతి ఉండాలన్నారు. అనుమతి లేకుండా ప్రచారాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రచారాలు నిర్వహించేటప్పుడు ఎన్ని మంది వస్తారు అంచనా వేసి సమాచారా అందించాలన్నారు. ప్రచార నిర్వహించే సమయంలో ఏ గ్రామానికి వెళ్తారు సమాచారం అందించాలని సూచించారు. ఏ పార్టీ నాయకులైన ప్రచారాన్ని నిర్వహించే సమయంలో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.

### తిరుమలకు క్యూ కట్టిన సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారి దర్శనార్థం పలువురు సినీ ప్రముఖులు క్యూ కట్టారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ప్రముఖ సినీ కథానాయకుడు మోహన్ లాల్., చిత్ర ప్రతి నాయకులు ముకేశ్ రిషి,అయ్యప్ప శర్మలు, రాజీవ్ కనకాల,సుమ కనకాల కుటుంబ సభ్యులు జానపద గాయకుడు గోరేటి వెంకన్న వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.

## ఆధునీకరణతో జాతీయ గ్రంథాలయాలు


జ్ఞాపికను అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**విజ్ఞాన భాండాగారాలుగా విరాజిల్లుతున్న గ్రంధాలయాలు మారుతున్న కాలానికి అనుగుణంగా మరింత ఆధునీకరణతో సంతరించుకున్నాయని పలువురు వక్తలు కొనియాడారు. ప్రభుత్వ గ్రంథాలయ సిబ్బంది కోసం జాతీయ గ్రంథాలయ మిషన్ 43వ సామర్థ్య నిర్మాణ కార్యక్రమం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్ లో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రంథాలయాల డైరెక్టర్ జనరల్, అదనపు మిషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ బివి శర్మ మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ మిషన్ 2014లో ప్రారంభమైందని, జాతీయ నాలెడ్జ్ కమిషన్ సిఫార్సుపై మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారన్నారు. మోడల్ లైబ్రరీల స్థాపన, పబ్లిక్ లైబ్రరీల గుణాత్మక, పరిమాణాత్మక సర్వే, శక్తిని నిర్మించునే శిక్షణ కార్యక్రమాలు, నేషనల్ వర్చువల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా సృష్టి వంటివి చేపట్టారని తెలిపారు. జాతీయ

### పలువురు వక్తలు ఉద్ఘటన

సంస్కృత విద్యా పీఠం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి పఠన అలవాట్లను పెంపొందించడానికి మనం తప్పనిసరిగా గ్రంథాలయానికి వెళ్లాలని ఉద్ఘాటించారు. ఆధునిక సాధనాలతో సాంకేతికతలతో లైబ్రరీలను అప్‌గ్రేడ్ చేస్తున్నారన్నారు. యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, మాట్లాడుతూ నాణ్యమైన లైబ్రరీ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి దేశానికి సేవ చేస్తున్నందుకు ధన్యవాదాలు జాతీయ గ్రంథాలయ మిషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. తిరపతి లోని లైబ్రరీల అభివృద్ధికి భవిష్యత్తులో సహకారం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ దీపంజన్ చ టర్జీ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో నవీకరించబడిన ఐ సి టి నైపుణ్యాలు, లైబ్రరీ ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్, లైబ్రరీ నిర్వహణ, పత్రాల సంరక్షణ, పరిరక్షణ మొదలైన వాటితో సమాజానికి నాణ్యమైన లైబ్రరీ సేవలను అందించడానికి లైబ్రరీ నిపుణులకు శిక్షణ ఈ నెల 23 వరకు శిక్షణ ఇస్తున్నారన్నారు. ముందుగా ఎస్వి యు లైబ్రేరియన్ ఆచార్య కె.సురేంద్ర బాబు స్వాగతం పలికారు. దీపాంజన్ ఛటర్జీ ధన్యవాదాలు తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర ల నుండి 60 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికార దర్పణం....నిబంధనకు తూట్లు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:**సత్యవేడు లోని ఓ ప్రైవేట్ పాఠశాల తన అధికార దర్పణాన్ని పణంగా పెట్టి విద్యాశాఖ నిబంధనలకు తూట్లు పొడుస్తోంది. తమ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ ఒకే సముదాయాలు ఉండే విధంగా పరీక్షలు సాగిస్తున్నారు. ఇతర ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి విద్యార్థులు జంబ్లింగ్ పద్ధతిలో సత్యవేడు హైస్కూల్ నందు ఇరుగుళం, సత్యవేడు,దాసుకుప్పం, మదనంబేడు, సత్యవేడు సన్ రైస్ పాఠశాలలకు సంబందించి 195 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ ఇందులో 7మంది విద్యార్థులు హాజరు కాలేదు... బాయ్స్ గురుకుల పాఠశాలలో దాసుకుప్పం, పుదుకుప్పం, మదనం బేడు, మాదనపాల్యం, ఇరుగుళం, సత్యవేడు, సన్ రైస్ పాఠశాలకు సంబందించి 241మంది విద్యార్థులు హాజరై 2 విద్యార్థులు హాజరు కాలేదు, సత్యవేడు మహిళా గురుకులలో, గురుకుల,రాజగోపాలపురం,మాదనపాళ్యం, మాస్టర్ స్కూల్ విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాస్తున్నారు. అయితే సత్యవేడు మండలంలో సుమారు 10వ తరగతి చదువుతున్న 8 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జంబ్లింగ్ విధానంలో అన్ని పరీక్ష కేంద్రంలో ఉన్నారు. విచిత్రం ఏంటంటే సత్యవేడులో ఓ ప్రవేటు పాఠశాల విద్యార్థులు మాత్రం అందరు ఒకే పరిక్షా కేంద్రంలో పరీక్షలు రాయడం విచిత్రం. అధికార పార్టీకి చెందిన ఆ పాఠశాల యాజమాన్యం పూర్తిగా నిబంధనలను తుంగలోకి తొక్కి విద్యార్థులందరూ ఒకే చోట ఉండే విధంగా ఏర్పాటు చేసుకొని తన అధికార దర్పాన్ని కొనసాగిస్తుందని పలువురు వాపోతున్నారు .నిబంధనలు పరిశీలించాల్సిన విద్యాశాఖ అధికారులు తమ కళ్ళకు గంతలు కట్టుకొని ఉండటం గమనర్హం..

### శ్రీవారిని దర్శించుకున్న పలువురు రాజకీయ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో తెలంగాణ ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు,తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, జ్యోతుల నెహ్రూ లు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా .ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు

## గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి


ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మండలం సురేంద్ర నగరం పంచాయతీలో ఉన్న రెడ్డి ఇండ్లు గ్రామంలో వెలసిన గ్రామ దేవత ఆలయంలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి ఆలయానికి చేరుకున్న వెంటనే గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులతో కొంతసేపు గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కార దిశగా పనిచేస్తామన్నారు. రాను ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి అత్య ధిక ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, స్థానిక సర్పంచి పెరియ స్వామి, ఎంపీటీసీ సభ్యులు ధన శేఖర్ యాదవ్, సర్పంచులు ధనంజయవర్మ, హమీద్, మాజీ కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు చందు రాజు, శేషాద్రి, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మురుగయ్య, కృష్ణ యాదవ్, రవి రెడ్డి, ధన శేఖర యాదవ్ , తుడా కృష్ణారెడ్డి, సుబ్బుల రాజు, పద్మనాభ శెట్టి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో కవాతు


కవాతును నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలంలో కేంద్రబలగాలతో సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో పచ్చికాపల్లం, వెదురుకుప్పం, దేవళంపేట ప్రధాన మార్గాలలో మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న రాష్ట్ర ఎన్నికల నేపద్యంలో గ్రామ ప్రజలకు భద్రతలో బరోసా కల్పిస్తామని. గ్రామ ప్రజలు స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు తమను ఎవరైనా నాయకులు గాని, కార్యకర్తలు గాని పార్టీ సానుభూతి పరులు బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీస్టేషనులో పిర్యాదు చేయాలని సూచించారు. బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపడుతామని అన్నారు. రానున్న రాష్ట్ర ఎన్నికలకు ఓటు వేయడం రాజ్యాంగ హక్కు అని, ఓటరు కార్డు కలిగిన ప్రతిఒక్కరు స్వేచ్ఛగా హక్కులని వినియోగించికోవాలని అన్నారు.

### సినీనటుడు మోహన్ బాబుకు
## ఎమ్మెల్యే చెవిరెడ్డి, మోహిత్ రెడ్డిల జన్మదిన శుభాకాంక్షలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**సినీనటుడు, మాజీ రాజ్యసభ సభ్యులు పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మోహన్ బాబు యూనివర్సిటీలోని ఆయన ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు శాలువలతో సత్కరించి నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వదించనం చేయించారు. అలాగే కళాశాలలో ఉన్న శ్రీ విద్యానికేతన్ విద్యా సంస్థల సీఈఓ మంచు విష్ణును మర్యాద పూర్వకంగా కలసిన మోహిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.


మోహన్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి

## కలెక్షన్ కింగ్'కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పులివర్తి నాని


మోహన్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పులవర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**కలెక్షన్ కింగ్, శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత మంచు మోహన్ బాబు కు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ బాబు యూనివర్సిటీలో ఆయనను కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఓ సామాన్య వ్యక్తి నుండి అసమాన్య శక్తిగా ఎదిగి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న నిత్య నూతన కళాకారుడని కొనియాడారు. కళమాతల్లి ముద్దుబిడ్డ. సినిమా ప్రేక్షకుల 'పెదరాయుడు', నటప్రపూర్ణ, కలెక్షన్ కింగ్, డైలాగ్ కింగ్, విలన్, హీరో, క్యారక్టర్ నటుడు మంచు భక్తవత్సలం నాయుడు ఆయనే మంచు మోహన్ బాబు అని అన్నారు. నటనలో వైవిధ్యాన్ని చూపిస్తూ విలక్షణ నటుడిగా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో కోటకట్టుకున్న డా.మంచు మోహన్ బాబు మరెన్నో జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం


కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు తదితరులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్ ఎస్ఎస్ బ్యూరో,శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి వారం రోజులు పాటు ఏం ఏం కండ్రిగలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మంగళవారంతో ఘనంగా ముగిసింది. ముందుగా పిఓ వాలంటీర్లు, ప్రైమరీ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వాలంటీర్లు గ్రామంలో ప్రజలకు మొక్క లను అందజేశారు.ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో యూనిట్ 9 ప్రోగ్రామ్ ఆఫీసర్ బి కిషోర్ ఏడు రోజుల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన కార్యక్రమాల గురించి వివరిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎన్.విజయ కుమారి మాట్లాడుతూ విద్యా ర్థులు సామాజిక సేవ తత్వాన్ని అలవర్చు కోవాలని తెలిపారు.ఎంఎం కండ్రిగ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు సేవాదృక్పథాన్నిఅలవర్చుకోవాలని,వాతావరణాన్ని కాలుష్యం నుంచి నివారించేందుకు యువత ప్రధాన పాత్ర వహించాలని చెప్పారు.అనంతరం ప్రత్యేక శిబిరంకు విచ్చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశా రు.

# “ప్రజాగళం” సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు పట్టణం లోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాసిం సునీల్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు హాజరైన చిలకలూరి పేట బొప్పాడి “ప్రజాగళం” సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారుల పై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి.డిమాండ్ చేశారు. లక్షలాదిమంది జనం తో సుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం?బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవం తమై ంది.మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు.అయితే ట్రాఫిక్ జా మ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు.ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపి డీలో అధికార వైసీపీ నే తలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారు.ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలు స్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలు కుదామని ప్రధాని పిలుపుని చారు.ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తు న్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసు కు ంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చే సుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూ రుపాళ్లు నిజం. అన్నారు .లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది.ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది? అ ధికారులను ఏర్పాటుచేసి, జనాన్ని నియంత్రించాల్సిన బా ధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా? మరి ఎం దుకు నిర్లక్ష్యం వహించారో తేలాలిపేర్కొన్నారు .ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పో లీస్ బాస్ లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ క మిషన్ సమగ్ర విచారణ చేయాలన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్య కర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశా రు.బైండోవర్ కేసు మీద ఎలిచి ఆడవారిని కించపరిచే విదముగా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కార్యదర్శి నెలబల్లి బాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్ల రాజు, పల్లంపర్తి మధు రెడ్డి, తాతపూడి ఇస్రాయెల్ కుమార్, అబ్దుల్ రహీం, గుంపర్ల చిన్నారావు,కస్తూరి గురవయ్య,బెజవాడ రమేష్,కుమ్మూరు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 20 నుండి 24వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 20న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 21న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు మార్చి 22న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదే విధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 23న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 24వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :** తెప్పోత్సవాల కారణంగా మార్చి 20, 21వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 22, 23, 24వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

## కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం గుర్తిస్తే ప్రజాసేవలో కొనసాగుతా- పైపూరు మురగయ్య


తనకు ఓటు వేయాలని కోరుతున్న మురగయ్య

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:–** రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు సూళ్లూరుపేట నియోజకవర్గానికి అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే ప్రజాసేవలో కొనసాగుతానని పోటీ అభ్యర్థుల ప్రయత్నంలో ఉన్న పైపూరు మురగయ్య (మురళి) ఓటర్లను కోరారు ఆయన దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు, తనియాలి, పూలతోట, కట్టువపల్లి, తదితర గ్రామాలలో మంగళవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభిమాన ఓటర్లను కలిసి పరిచయాలను చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన వారితో చర్చిస్తూ గతంలో మా మామగారైన మేర్లపాక మునుస్వామి, రెండు పర్యాయాలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొంది ఆయన చేసిన సేవను గుర్తు చేశారు. అదే బాటలో నేను కూడా పైనుంచి ప్రజాసేవ చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రయత్నం పోటీలో ఉన్నట్లు గ్రామస్తులకు తెలిపారు. కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీని వెలుగులోకి తెచ్చేందుకు నావంతు కృషి చేస్తానని వెల్లడించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ వైయస్ షర్మిల, ఆంధ్ర రాష్ట్రంలో ఆమె సారధ్యాన్ని బలపరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగినది.

## పురపాలికగా నాలుగో వసంతం లోకి కటకం దీపిక



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** నాయుడుపేట మున్సిపల్ చైర్ ప ర్సన్ గా కటకం దీపిక మూడేళ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకుని నాలుగో వసంతం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా మంగళవారం ఆమెకు పలువురు వైసీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చైర్ పర్సన్ కటకం దీపిక కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.ఆమె మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రమాదం అంచున పది విద్యార్థుల ప్రయాణం



**దొరవారిసత్రం మేజర్ న్యూస్:–** ఆటోలో ప్రయాణం చేయడం ప్రమా దము అని తెలిసిన విద్యార్థులు పది పరీక్షలు రాసేందుకు గ్రా మీణ ప్రాంతంలో నుంచి ప రీక్ష కేంద్రానికి వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు అందుబా టులో లేక ఆటోను 20 మ ంది విద్యార్థులు కలిసి రోజు బాడుకు మాట్లాడుకో వడం పరీక్ష కేంద్రానికి రావడం పరీక్షలు రాయడం తిరిగి అదే ఆ టోలో ప్ర యాణం సాగిస్తున్నారు. ఈ తంతు తిరుపతి జి ల్లా దొరవారిసత్రం మం డలంలో చోటుచేసుకుని ఉ ంది. వివరాల మేరకు దొరవారిసత్రం మండల కేంద్ర ంలో పది పరీక్షలు రాసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది ఈ పరీక్ష కేంద్రాల్లో సుమారు500 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తూ ఉన్నారు, ఈ పరీక్ష కేంద్రాలకు సుమారు 15, 20 కిలోమీటర్ల దూరం నుంచి విద్యార్థులు రావాల్సి ఉంది తీర ప్రాంతాలైన పూలతోట హైస్కూల్, కల్లూరు హైస్కూల్, తల్లంపాడు హైస్కూల్, మరియు పెళ్లకూరు మండలంలోని రోసనూరు,లో ఉన్న హైస్కూల్ నుండి కూడా విద్యార్థులు రావలసి ఉంది. ఈ గ్రామాల నుంచి రావాలంటే ఆర్టీసీ బస్సులు లేక ప్రమాదమని తెలిసిన ఆటోలోనే ప్రయాణం సాగిస్తూ ఉన్నారు ఒక్కొక్క ఆటోలో సుమారు 20 మంది విద్యార్థులను ఆటోలో పట్టిన పట్టకపోయిన ఎక్కించుకొని రావాల్సి ఉంది. ఆటోలో వచ్చే సమయంలో ఎలా ంటి ప్రమాదం జరి గిన ఆటో మర మ్మ తులకు గురైన పరీక్షలు విద్యార్థులకు అంతే సంగతులు పరీక్ష సమయం ఒక్క నిమిషం దాటిన కేంద్రంలోకి అనుమతి లేదు ఒకవేళ మార్గమధ్యలో ఆటో మరమ్మతుకు గురైన అదే మా ర్గంలో ఏదో ఒక ఆటో వచ్చేం తవరకు విద్యార్థులు పడిగాపులు కాయా ల్సిందే. అంతలోపు పరీక్ష సమయం దాటే స్తుందేమో అని బాధలో ఇలాంటి అవస్థల మధ్య విద్యార్థులు పది పరీక్షలు రాస్తూ ఉన్నారు. పరీక్షల సమ యానికి బ స్సు అందుబాటులో ఉన్న గ్రామానికి కూడా ఆ సమ యానికి బస్సులు రావు, పరీక్షలు అయిన త ర్వాత ఆ సమయానికి బస్సులు ఉండవు పల్లెల్లో ను ంచి వచ్చే విద్యార్థులకైతే అసలు బస్సులే లేక ప్రమా దమని తెలిసిన ఆటో లోనే ప్రయాణం సాగిస్తూ పది పరీక్షలకు హాజరవుతూ ఉన్నారు. విద్యార్థుల యొక్క త ల్లిదం డ్రు లు తమ పిల్లలు పరీక్షలు రాసి ఇంటికి చేరు కునే దాకా ఎదురుచూపులతో బాధపడడం తప్పడం లేదు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ అధికా రులు, స్పందించి బస్సులు పోయే అవకాశం ఉంటే ఆ గ్రా మాలకు బస్సులు వెళ్లి విద్యార్థులను పరీక్ష కేంద్రానికి సురక్షగా తీసుకొని రాగలరని ప్రజా అభిప్రాయం.

## మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** మాదిగలకు రాజకీయంగా ఎంపీ ఎమ్మెల్యే స్థానాలలో అభ్యర్థులుగా ప్రకటించని రాజకీయ పార్టీలకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కులసంఘాల నాయకులు తెలియజేశారు. న వ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ఆదూరు రత్నం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తిరుపతి జి ల్లాలో మూడు ఎస్సీ అసెంబ్లీ స్థానాలు,ఒక ఎంపీ స్థా నం ఉండగా అందులో ఒక స్థానం కూడా మాదిగలకు ప్రధాన రాజకీయ పార్టీలు అవకాశం కల్పించక పోవ డంపై తిరుపతి జిల్లాలోని మాదిగలందరూ కలసి అధికార ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుట ఎగురవేసే ఆలోచన చేస్తున్నట్టు తెలియజేశారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్, ఏపీ ఎమ్మార్పీఎస్, ఉద్యోగ సంఘ నాయకులలో గాని ఒకరిని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా జాతీయ పార్టీలైన,బీఎస్పీ,కాంగ్రెస్ పార్టీ ల లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే మాదిగల స త్తా నిరూపించుకునే విధంగా వ్యూహం రచిస్తున్నట్టు ఏ పీ ఎమ్మార్పీఎస్ నాయకులు యాలపల్లి శ్రీనివాసులు తెలియజేశారు. వైసిపి కానీ,బిజెపి టిడిపి జనసేన ఉ మ్మడి ఎమ్మెల్యేఅభ్యర్థి గా కానీ, ఎంపీ అభ్యర్థి గాని మా దిగలకు అవకాశం ఇవ్వకపోవడం తో మాదిగలు అంటే ఆ పార్టీలకు ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుం ద న్నారు. మిగిలిన జాతీయ పార్టీలైన కాంగ్రెస్ పార్టీ కానీ, బీఎస్పీ కానీ మాదిగలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా, తిరుపతి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇస్తే తమ సత్తా ఏంటో చూపిస్తాము అన్నారు. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి గా, మాదిగ కుల సంఘాలు ఎవరిని ప్రకటిస్తారో తెలియ వలసి ఉన్నది.విశ్వసనీయ సమాచారం మేరకు వైఎస్ ఆర్సిపి పార్టీలో కొనసాగుతున్న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూర్ రత్నం మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాలపల్లి శ్రీనివాసులు మాదిగ,నవ్యాంధ్రయం ఎమ్మార్పీఎస్ గోవింద శంకరయ్య మాదిగ పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది. అయితే మాదిగ సామాజిక వర్గం నుండి ఎవరైతే ఎక్కువ శాతం ఓట్లు చీల్చే అవకాశం ఉందో ఆ పేరును ప్రకటించేఆలోచనలోఉన్నట్టు తెలుస్తుంది.

## చంద్రగిరిలో ద్విచక్ర వాహనం నడుపుతూ పులివర్తి నాని సుడిగాలి పర్యటన...


ద్విచక్రవాహనంలో ప్రచారం చేస్తున్న పులవర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని చంద్రగిరిలో స్వయంగా ద్విచక్ర వాహనం నడుపుతూ సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలను, ఆత్మీయులను కలిశారు. సీనియర్ నేతల సూచనలు, సలహాలు తీసుకున్నారు. అందరిని కలుపుకుంటూ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. మే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేశారు. అందరూ సమిష్టిగా కృషి చేస్తే భారీ మెజార్టీ సాధించవచ్చని పులివర్తి నాని ధీమా వ్యక్తం చేశారు. 25ఏళ్ల చరిత్ర తిరగరాద్దామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

**సోమల, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏపీయం శివయ్య తెలిపారు. మండ లంలోని కందూరు మేజర్ పంచాయతీ కేంద్రంలో మంగళవారం మహిళా స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూర వీధుల్లో ర్యాలీ జరిపి నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారం చేసి సభ్యుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడంతో బ్రతుకుతెరువు కోసం ఎవరైన గ్రామం బయట ఉన్నట్లైతే వారందరిని కూడా పిలిపించి ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాల్సిన బాద్యత ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలిపై ఉందన్నారు.జిల్లా ఉన్నతాధికారులు మనకు అప్పగించిన బాధ్యతను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో సీసీ నరసింహులు,సంఘమిత్రలు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

# రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి మేము సిద్ధం

- మహా కూటమి అభ్యర్థి ఎవరైనా గెలిపిస్తాం
- తిరుపతి అసెంబ్లీ సీటు స్థానికులకే ఇవ్వాలి
- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి సీటు చాలా కీలకమైనదని, నందమూరి తారక రామారావు కొత్తగా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి గెలిచినటువంటి ప్రాంతం కావడంతో పొత్తులో ఉన్న బిజెపి, జనసేన పార్టీల వారు తిరుపతి సీటుపై ఆశపడ్డారని, కానీ పొత్తులో భాగంగా మహా కూటమి అభ్యర్థిని గెలిపిస్తాం, ఆ అభ్యర్థి స్థానికులై ఉండాలని తిరుపతి టిడిపి నియోజకవర్గ బాధ్యులు మన్నూరు సుగుణమ్మ అభిప్రాయపడ్డారు. మంగళవారం నగర పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటుచేసిన టిడిపి ముఖ్య నేతల సమావేశంలో సుగుణము మాట్లాడారు. మహా కూటమి ప్రధాన అజెండా రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన పోవడమే అన్నారు. అందుకే కూటమిగా ఏర్పడి అరాచక పాలన పోయే విధంగా, గెలిచే అభ్యర్థులను ఆయా నియోజక వర్గాల్లో నిలబెట్టడం జరిగిందన్నారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి, భుమన అభినయ రెడ్డి పాలన నుండి స్థానిక ప్రజలకు విముక్తి కల్పించడానికి స్థానిక అభ్యర్థిని ఎంపిక చేస్తేనే గెలిచే అవకాశాలు ఉన్నందున కూటమి పార్టీల అధిష్టానాలు తిరుపతి అభ్యర్థిపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీ ద్వారా అయితే రాష్ట్ర ప్రజలతో పాటు ప్రతిపక్ష పార్టీలు బాధింపబడ్డాయో ఆ పార్టీకి చెందిన వ్యక్తిని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోత్తులో ఉన్న జనసేన, టిడిపి పార్టీలుగా సమంజసం కాదని ఇప్పటికే బహిరంగంగా చెప్పడం జరిగిందన్నారు. తిరుపతిలో మహాకూటమి అభ్యర్థి విజయం అనివార్యంగా మారిన నేపథ్యంలో పొత్తు పార్టీల అధిష్టానాలు అభ్యర్థి నిర్ణయంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు జనసేన పార్టీ అభ్యర్థి అని చెప్పారే గాని ఎక్కడ అధికారికంగా క్షేత్రస్థాయి పార్టీ క్యాడర్‌కు ఆదేశాలు రాలేదన్నారు. ఈ నేపథ్యంలో స్థానికేతరులకు కాకుండా స్థానికంగా ఆశావహులుగా ఉన్న వారిని పొత్తు పార్టీల అధిష్టానాలు అభ్యర్థి ఎంపికపై పునసమీక్ష చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపి విముక్త రాష్ట్రం ఒకటే ఎజెండాగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పొత్తు పార్టీల అధిష్టానాలు ఆ దిశగా ఆలోచనలు చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర నారాయణ, ప్రధాన కార్యదర్శి నైనరు మహేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు శ్రీధర్ వర్మ, రవినాయుడు, కంకణాల రజనీకాంత్ నాయుడు, ఆర్‌సి మునికృష్ణ, ఊట్ల సురేంద్ర నాయుడు, ఆనంద్ యాదవ్, బ్యాంకు శాంతమ్మ, ఆర్పి శ్రీనివాసులు, సురా సుధాకర్ రెడ్డి, పుష్పవతి యాదవ్ వూకా విజయ్ కుమార్, జేబీ శ్రీనివాసులు, రవి నాయుడు, కొట్టే హేమంత్ రాయల్, బిజికే యాదవ్, టిడిపి ముఖ్య నేతలతో పాటు రాష్ట్ర, జిల్లా, నగర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పక అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా
- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించరాదని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించగా తిరుపతి జిల్లా నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీ శ తిరుపతి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం సిఈఓ కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించరాదని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, ప్రస్తుతం హైవేలు, మెయిన్ రోడ్ల ప్రక్కనున్న హోర్డింగ్ లను కూడా సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వున్నందున నూతన అనుమతులను ఏమాత్రం ఇవ్వరాదని సూచించారు. బోర్డర్ చెక్ పోస్ట్ ల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరచడం, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియోగించడం, సివిజిల్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం జరగాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూ.చా తప్పక పాటించాలని, ఉల్లంఘనలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు డి ఆర్ ఓ పెంచల కిషోర్, సి-విజిల్, ఎంసిసి, మీడియా, ఈవిఎం నోడల్ అధికారులు ప్రసాద రావు, సూర్య నారాయణ, బాల కొండయ్య, కోదండ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో భారీ అవకతవకలపై దృష్టి సారించాలి

- ఆర్డీవో నిషాంత్ రెడ్డికి పులివర్తి సుధారెడ్డి వినతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లు జాబితాలో అవకతవకలపై ప్రత్యేక దృష్టి సారించాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. మంగళవారం ఆర్డీవో నిశాంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లలో గందరగోళం సృష్టించడానికి పోలింగ్ బూతులు పెంచారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు కానీ, పత్రికా ప్రకటన కానీ ఇవ్వకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా



325 నుంచి 388 పోలింగ్ బూతులు పెంచారని అన్నారు. ఎన్నికల నియమావళి మేరకు వాళ్ల ఇష్టం వచ్చినట్లు మార్చడానికి వీల్లేదు. ఒకవేళ అవకాశం ఉంటే 200 నుంచి 400 మీటర్ల లోపల ఉండాలి. అలా కాకుండా ఈ 43 పోలింగ్ బూత్‌లను 3,4 నుంచి 10 కిలోమీటర్లకు మార్చేశారు. 388 బూత్‌ల పెంచడం తప్పయితే 167 బూత్‌ల్లో గందరగోళం సృష్టించారు. ఒక కుటుంబంలో 4 ఓట్లు ఉంటే 4 పోలింగ్ బూత్‌లు, 10 ఓట్లు ఉంటే 10 బూత్‌లకు మార్చేశారు. ఈ గందరగోళం అంతా పెద్ద స్థాయిలో జరిగింది. 2019లో 2,90,000 ఓటర్లు ఉండగా అందులో ఉన్న దొంగ, బోగస్ ఓట్లు ఏరివేత కోసం పోరాటాలు చేస్తే 2,70,000 జాబితా తయారైందన్నారు. 2024లో 41వేల మంది ఓటర్లును చేర్చారని చెప్పారు. ప్రస్తుతం 3,11,000 ఓటర్లు చంద్రగిరిలో ఉన్నారని తెలిపారు. ఇన్ని ఓట్లు ఎలా నమోదయ్యాయో పరిశీలించాలని ఆర్డీవోకి విజ్ఞప్తి చేశారు. అలాగే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రీ పోలింగ్ కు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.

# సింహ వాహనంపై ఊరేగిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆవులపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో మంగళవారం స్వామివారు శ్రీదేవి భూదేవి సమేత సింహ వాహనంపై పురవీధులలో ఊరేగారు. ఉదయం మూల విగ్రహానికి ప్రత్యేక అలంకరణ అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి సింహ వాహనంపై సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు తమ ఇండ్ల వద్దకు వచ్చిన స్వామి వారిని కర్పూర హారతితో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.



# షణ్ముగరెడ్డిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు

- ఎన్నికల్లో బీసీల సత్తా చూపుతాం
- శ్రీనివాసులు యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పార్లమెంటు టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముఖరెడ్డిపై దానికి పాల్పడిన పుత్తూరు మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి, అతని అనుచరుడు సునీల్ పై కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై కేసులు నమోదు చేయాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్. శ్రీనివాసులు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షణ్మగ రెడ్డి పై దాడి ఖండిస్తూ మాట్లాడారు. తుడా నిధులతో పుత్తూరు పట్టణ సమీపంలోని చింతల కుంట వద్ద పార్కు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, నిర్మాణ పనులలో భాగంగా తీసిన గోతిలో కుక్కపిల్ల పడిపోవడంతో దాన్ని బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నాడాన్ని గమనించిన పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, అతని అనుచరులు ఉద్దేశపూర్వకంగా ఫోటోలు



తీస్తున్నాడు అని నేపాన్ని వేసి భౌతిక దాడి చేశారన్నారు. అధికారం ఉందని పెట్రేగిపోతున్న వైసిపి మూకలకు కాలం చెల్లిందని, రాబోయే కూటమి ప్రభుత్వంతో వీరి ఆటలు కట్టిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అరాచక ఫలం సృష్టిస్తున్న వైసీపీని ఇంటికి సాగనంపడం తథ్యమని, జోస్యం చెప్పారు. 50 రోజుల్లో వైసిపికి గిఫ్ట్ ఇచ్చేందుకు బీసీలందరూ సిద్ధంగా ఉన్నారని, బీసీలను చిన్న చపు చూస్తూ దాడులకు పాల్పడుతున్న వారికి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ప్రజలందరూ టిడిపి వైపు ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరూరు శ్రీనివాసులు, ముంతాజ్ బేగం, చంద్రగిరి బీసీ సెల్ అధ్యక్షులు సుబ్బు యాదవ్, హేమలత, తిరుమల నగర్ పంచాయతీ అధ్యక్షుడు గోవిందరాజులు, వెంకట సుబ్బమ్మ, వాణి గౌడ్, మునిరత్నం పాల్గొన్నారు.




## అనాథ శరణాలయాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యావారి కండ్రిక గ్రామానికి చెందిన ఎన్నారై ఓజిలి ప్రసాద్ కుమార్తె వేదాగ్న పుట్టిన రోజును పురస్కరించుకుని నాయుడుపేటలోని అనాథ,వృద్ధా శ్రమాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.మంగళవారం మండలంలోని మల్లాంకు చెందిన ఎస్కే రహంతుల్లా,చిట్టమూరుకు చెందిన ఆశా శ్రీనివాసులు చేతుల మీదుగా నాయుడుపేటలోని అనాథ, వృద్ధాశ్రమాల నిర్వాహకులకు సరుకులను అందజేశారు.దాతల ద్వారా విరాళాలు సేకరించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రహంతుల్లా,శ్రీనివాసులు ఎన్నారై ప్రసాద్ దాతృత్వంతో ఆశ్రమాలలోని 35 మందికి నెలకు సరిపడా సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు.సేవా కార్యక్రమాల నిర్వహణకు తమ వంతుగా సహాయ,సహకారాలు అందిస్తున్న దాతలకు ఈ సందర్భంగా రహమతుల్లా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్య దశ నుంచి సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు పి.భువనేశ్వరి అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ యూనిట్-15 ఆధ్వర్యంలో మల్లంగుంటలో మంగళవారం నుంచి వారం రోజులపాటు నిర్వహించే ప్రత్యేక శిబిరం ఇంజనీరింగ్ ఈసీఈ వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారిణి డా.డి.యువశ్రీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో "ఈచ్ వన్ టీచ్ వన్" విద్యార్థులతో వాలంటీర్లు మమేకమయ్యే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హిందీ ఉపాధ్యాయులు డా.హరి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతున్న చాలామంది విద్యార్థులు వలస వచ్చిన వారని, వాళ్ళల్లో చదువుకోవాలి అనే ఆశక్తిని వాలంటీర్లు కల్పించాలని కోరారు. అనంతరం ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదివే పిల్లలకు చిత్రలేఖనం, పద్య పఠనం, వకృత్వం, వ్యాసరచన పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## 21న పిఓ, ఏపీఓలకు శిక్షణ

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేపీ నరసింహులు**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 21వ తేదీన గురువారం ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేపీ నరసింహులు పేర్కొన్నారు.మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ శిక్షణలో భాగంగా గురువారం ఉదయం 9:30 నుంచి 12:30 వరకు 421 మంది పిఓ,ఏపీఓలకు శిక్షణ ఉంటుందన్నారు. నాగలాపురం, నారాయణవనం, సత్యవేడు మండలాలకు సంబంధించి పూర్తిగాను,పిచ్చాటూరు మండలానికి సంబంధించి 50 శాతం పిఓ,ఏపీఓలు ఉదయం శిక్షణకు హాజరు కావాల్సి ఉందన్నారు.అలాగే మధ్యాహ్నం గంటలు 2-30 నుంచి 5-30 వరకు నిర్వహించే శిక్షణకు 401 మంది హాజరు కావాలన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ, కేవిబి పురం, వరదయ్యపాలెం మండలాల నుంచి పూర్తి గాను,పిచ్చాటూరు నుంచి మిగిలిన 50 శాతం మంది పిఓ,ఏపీఓలు శిక్షణ కోసం హాజరు కావాలని ఆయన కోరారు. ముఖ్యంగా పోలింగ్ సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.ఈ సమావేశంలో స్థానిక తహసిల్దారు,అసిస్టెంట్ ఎన్నికల అధికారి రామాంజనేయులు తదితరులు ఉన్నారు.



## టీడీపీ ప్రచారంలో ఎన్నారైలు

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్ పలువురు ఎన్నారైలు మంగళవారం టీడీపీ ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా ఎన్నారైలకు విద్యానగర్‌లో వాకా విజయభాస్కర్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు శాలువాలతో సత్కరించి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. సెంటర్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమన సతీష్ మాట్లాడుతూ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 1995 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థి దాసరిపల్లి జయచంద్రా రెడ్డికి తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పలువురు ఎన్నారైలు కలసి పూర్వ విద్యార్థులను, మిత్రులను, శ్రేయోభిలాషులను కలవడం జరిగిందన్నారు. బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు బలపరిచిన తంపళ్ళపల్లి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రా రెడ్డికి మద్దతుగా ఎన్నారైలు, వారి మిత్ర బృందం కోట విద్యానగర్ నుండి ప్రచారం ప్రారంభించారు.శ్రీశ్రీ శ్రీ కోటమ్మ తల్లి ఆలయ



ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. అనంతరం గ్రామ దేవత కోటమ్మ తల్లి ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు గుంటూరుకు చెందిన సుధాకర్, చంద్ర, వారి మిత్రబృందం టిడిపి నాయకులు వాకా విజయభాస్కర్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సచివాలయాలు, పోలింగ్ కేంద్రాల తనిఖీ

**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు సచివాలయాలు, పోలింగ్ కేంద్రాలను మంగళ వారం ఎంపీడీవో శంకరయ్య తనిఖీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో ఎంపీడీవో పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించారు. మండలంలోని లక్ష్మక్క కండ్రిగ, వెంకన్నపాలెం, సిద్ద వరం, కొత్తపట్నం సచివాలయాలను, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ ఏ ఏ సదుపా యాలు అవసరమన్నది గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగబాబు, సిబ్బంది ఉన్నారు.

## సంతలో దొంగలున్నారు జాగ్రత్త !



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రతి మంగళవారం వారం సంత జరుగుతుంది.ఐతే వారం సంతరోజున చౌడేపల్లి పరిసర ప్రాంతాల నుండి వారపు సంతకు వస్తుంటారు. మండలంలో ఎక్కువ శాతం ప్రజలు కూలీనే ప్రధానజీవనాధారంగా బ్రతుకుచున్నారు. వారమంతా పనిచేసి మంగళ వారం డబ్బులు చేతికందుతాయి.వాటితో వారానికి సరిపడా ఇంటికి కావలసిన నిత్యవసర సరుకులు తీసుకొని వెళ్తారు.ఐతే ఇదే అదునుగా భావించిన జేబుదొంగలు తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. దొరికిన కాటికి దొరినట్లు సంతలో ఉన్న రద్దీకనుగుణంగా దొంగతనం చేస్తున్నారు. ఎక్కువగా మొబైల్ ఫోన్లుపై దృష్టి పెడుచున్నారు. చాలా మంది పోలీసులకు పిర్యాదు చేసినా మొబైల్ ఫోన్లు దొరకడం లేదు. చేసేది లేక తమఖర్మ అని ఊరుకున్న సందర్భాలు ఉన్నాయి. వారం సంతరోజు పోలీసులు నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.

## తండ్రి నారాయణస్వామి అభివృద్ధే కృపా లక్ష్మికి శ్రీరామరక్ష



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి జీడి నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో చేపట్టిన అభివృద్ధి నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి శ్రీరామ రక్షా అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు నిలిచాయని ఆయన అన్నారు.అణగారిన వర్గాల సాధికారితకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని రాజ్యాంగం చెబుతోందని.. ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో అమలవుతున్న పలు ఉచిత పథకాలను వృథా అని కొందరు విమర్శించడం అర్థరహితమని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ ఎంతమంది కూటమిగా వచ్చిన జగనన్న ప్రభుత్వాన్ని ఏ పార్టీ ఓడించలేరని ఆయన హితో పలికారు. జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కృపా లక్ష్మి విజయానికి ప్రతి ఒక కార్యకర్త నాయకులు సైనికుల పనిచేసే అఖండ మెజార్టీతో కృపా లక్ష్మి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## సెంట్రల్ లైబ్రరీని సందర్శించిన ప్రొఫెసర్ బీవీ శర్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంత్రో పాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.వి.శర్మ మంగళవారం జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీ సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, అకాడమిక్ డీన్ ప్రొ.సి.రాఘవన్, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొ.దక్షిణామూర్తి శర్మ, అసిస్టెంట్ లైబ్రేరియన్ గిరినాయుడుతో కలిసి విశ్వవిద్యాలయన్ని సందర్శించి మాట్లాడారు. భారత దేశం ప్రత్యేకించి కల్చర్, ఆంత్రోపాలజీ, భారతీయ సంప్రదాయలను, పబ్లిక్ లైబ్రరీ ఎస్టాబ్లిష్మెంట్ తదితర అంశాలను బలోపేతం చేయడంపై అధ్యాపకులతో చర్చించారు. దేశంలో ఏదైతే కల్చర్, సంస్కృతి, ప్రాచీన ఆంత్రోపాలజీ విషయాలు ఏవైతే ఉన్నాయో వాటిని బలోపేతం చేయడం కొరకు మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ద్వారా విభిన్న కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తద్వారా ఈ అంశాలను ప్రత్యేకించి సమాజానికి అందించాలనే లక్ష్యంతో పరస్పర చర్చాలు జరపలన్నారు. ముందుగా విశ్వవిద్యాయానికి విచ్చేసిన ఆయనకు విసి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోక్టర్ ప్రొ.సత్యనారాయణాచార్య, విశ్వవిద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పక్కాగా అమలు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్నికల నియమాలు, నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వం భవనాలపై ఉన్న రాజకీయ నాయకులు బొమ్మలు కనబడకుండా చర్యలు చేపట్టారు. గ్రామాల్లో సైతం అధికారులు చర్యలను ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్ నందు ఎంపీపీ కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు నిత్యం సమావేశం అయ్యేవారు. ఎన్నికలు నియమాలు అనుసరించి, రాజకీయ చర్చలకు వేదికగా వున్న ఎంపీడీఓ కార్యాలయం ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయంగా దర్శనం ఇస్తుంది.



## టీడీపీ సీనియర్ నేతలను కలిసిన ఆదిమూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు మండలానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధిమూలం మంగళవారం ఆ పార్టీ సత్యవేడు మండల పార్టీ అధ్యక్షులు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, క్లస్టర్ వి.కె.పరమశివం (బాషా)లతో కలిసి సీనియర్ నాయకులు శివయ్య, రాధయ్య,సుందర రామిరెడ్డి తదితర ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించాలని మద్దతు కోరారు. అలాగే 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చూద్దామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం గెలుపుకు సహకరిస్తామని నాయకులు, కార్యకర్తలు తమ పూర్తి మద్దతును తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**డక్కిలి మేజర్ న్యూస్ :** తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఆల్తురుపాడు, తీర్థంపాడు, అమ్ముదూరు పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. అక్కడ ఓటర్లకు, సిబ్బందికి సౌకర్యాలను ఏర్పాట్లపై స్థానిక గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడ కూడా ఎలాంటి లోపాలు ఉండకుండా జాగ్రత్తగా ఉండాలని వారిని ఆదేశించారు. మధ్యాహ్నం తీర్థంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి తహశీల్దార్ భోజనం చేశారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఆయన వెంట ఆర్ఐ రాజేష్, వీఆర్వోలు కోటిరెడ్డి,గురుమూర్తి ఉన్నారు.



## బ్లాక్ టైగర్ రొయ్యల పెంపకంపై అవగాహన సదస్సు

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలో యూని బయో, మాస్ ఆక్వా టెక్నిక్స్ ప్రతినిధులు డి.రామరాజు ఆధ్వర్యంలో, బ్లాక్ టైగర్ రొయ్యల పెంపకం పై రొయ్యల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డి రామరాజు మాట్లాడుతూ, మడగాస్కర్ నుంచి తీసుకొని వచ్చిన బ్లాక్ టైగర్ రొయ్యల పెంపకంగురించి రైతులకు అవగాహన కల్పించడం కోసం, బ్లాక్ టైగర్ రొయ్యలసాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు,




బ్లాక్ టైగర్ రొయ్యల సాగులో సక్సెస్ కావడానికి ఎటువంటి జాగ్రత్తలు మెలుకువలు పాటించాలో తెలియజేశారు..యూనిబయో అనేది మడగాస్కర్ నుంచి తీసుకువచ్చిన బ్లాక్ టైగర్ రొయ్యను రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి మడగాస్కర్ నుంచి బ్లాక్ టైగర్ ని తీసుకుని వచ్చి గూడూరు, నెల్లూరు, దక్షిణాంధ్రలో ఆక్వా రైతులు సాగు చేసి మంచి లాభాలు పొందుతున్నారు అన్నారు. నెల్లూరులోని మాస్ ఆక్వా టెక్నిక్స్లో మా క్వాలిటీ కంట్రోల్ ద్వారా రైతులకు మంచి సీడ్ అందజేస్తున్నామని, ఈ రొయ్యల సాగుల వల్ల రైతులు మంచి లాభాలు పొందాలని ఆశిస్తున్నామని, పోయిన సంవత్సరం మేము ఇచ్చిన సీడ్ వల్ల రైతులు బాగానే లాభాలు పొందారని తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా రైతులకు కావలసినమంచి నాణ్యత కలిగిన సీడ్ ను అందజేశామని, రైతులకు ఎంత సీడ్ కావాలన్నా ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రొయ్యల రైతులు వెనామీ సాగులో ఆర్థికంగా నష్టపోయారని, బ్లాక్ టైగర్ రొయ్యలు పెంపకం ద్వారా లాభాలుపొందాలని ఆశిస్తున్నామన్నారు. వెనామీ రొయ్యలసాగులో, జబ్బులు ఎక్కువగా ఉన్నాయని, ఈ బ్లాక్ టైగర్ రొయ్యలు పెంపకం ద్వారా లాభాలు పొందాలని, రైతులు మార్పు కోసం ఎదురు చూస్తున్నారన్నారు.గత 30 సంవత్సరాల నుండి రైతులు రొయ్యల సాగులు చేస్తుంటే,గత నాలుగు సంవత్సరాల నుంచి రొయ్యల రైతులు నష్టాలు బాటలో ఉన్నారని ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రొయ్యల రైతులను, వారి బాధలను దృష్టిలో ఉంచుకొని, రొయ్యలను సబ్సిడీతో అందించాలని, అలాగే రైతులకు విద్యుత్ చార్జీలు తగ్గించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. రొయ్యలు రైతులు బ్లాక్ టైగర్ రొయ్యలపెంపకం చేయాలనీ, తద్వారా లబ్ధి పొందాలని యూనిబయో, మాస్ ఆక్వా టెక్నిక్స్ సంస్థ ప్రతినిధి రామరాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాస్ ఆక్వా టెక్నిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కుమార్, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుపతిలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గం కార్యాలయాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు, జనసేన పార్టీ పిఎసి సభ్యులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొని పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ఆరంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు మాట్లాడారు. జనసేన తెలుగుదేశం బిజెపి సంయుక్తంగా కలసి రాష్ట్రంలో వైసిపి పాలనను శరణ గీతం పాడుతూ ఇంటికి సాగనంపడం తధ్యమని జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో తిరుపతిలో జనసేన ప్రభంజనం సృష్టిస్తూ విజయదుంబి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను అపహస్యం చేస్తున్న వైసిపికి బుద్ధి చెప్పేందుకు ప్రజల కష్టాలను చూసి చలించిన జనసేన అధినేత పవన్





కళ్యాణ్ ప్రజల కోసం పార్టీని స్థాపించారన్నారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఎన్నో గొప్ప కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టారని స్పష్టం చేశారు. అలాంటి పవన్ కళ్యాణ్ కు అధికారాన్ని ఇస్తే ఇంకెన్నో ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. ప్రజలందరూ సహకరించి రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ జగన్ రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న అరాచకాలు ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈసారి జగన్ రెడ్డికి ప్రజలే తగిన శాస్తి చేస్తారన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తును ఇవ్వటమే పవన్ కళ్యాణ్ లక్ష్యంఅని తెలియజేశారు. నిస్వార్థంగా పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. 2024లో జనసేన ను ముఖ్యమంత్రి గా చూడటమే మన లక్ష్యం అని, ఆ దిశగా నాయకులు కార్యకర్తలు కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నగర, వార్డ్, బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన

**- వైసీపీ నియోజకవర్గ అబ్జర్వర్ జింకా చలపతి**

**సోమల, మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారని పుంగనూరు నియోజకవర్గ వైసీపీ అబ్జర్వర్ జింకా వెంకటా చలపతి,పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై మండలంలోని అన్నెమ్మగారిపల్లె,పేటూరు,పెద్ద ఉప్పరపల్లె, ఆవులపల్లె, నంజంపేట, 81 చిన్న ఉప్పరపల్లె, పొదలగుంటపల్లె, ఎస్ నడింపల్లి పంచాయతీలలో ప్రజాప్రతినిధులకు,మాజీ ప్రజాప్రతినిధులకు, వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు.నవరత్నాల పథకాల ద్వారా ఇంటింటికి అందిన లబ్దిని వివరించి మరోక్క సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా అందరూ కలిసి కట్టుగా సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.అనంతరం మేము సిద్దం మా బూతు సిద్దం అని నినాదాలు చేశారు.కార్యక్రమంలో జెట్పీటీసీ కుసుమా



మోహన్,ఎంపీపీ ఈశ్వరయ్య,ఏఎంసీ చైర్మన్ అరుణ నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గంగాధరం రాయల్, పార్టీ ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, సర్పంచులు వనజమ్మ, విమల, భారతి, కొదండ రాజు, వెంకటరెడ్డి, శీలం సిద్దులమ్మ, జయరాం, వెంకటరమణ, ఎంపీటీసీలు సర్వేశ్వరి, రజియా, అపరాజిత, మహమ్మదాలీ జిన్న, సరస్వతమ్మ, సీనియర్ నేతలు శీలం బాస్కర్, ఝాన్సీ లక్ష్మీ,ఐలా సూరి,ఖయ్యూం,పగాడాల శివ,కిరణ్, గణపతి, జిలానీ, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

**- వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి**

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని నాయీ బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాయి బ్రాహ్మణులతో వినోద్ కుమార్ రెడ్డి స్వగృహంలో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని నాయి బ్రాహ్మణులంతా వైసీపీకి అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు వెన్నుముకగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని అనేక పదవుల్లో జగన్ మోహన్ రెడ్డి బీసీలకు సామాజిక న్యాయం చేశారన్నారు. ఇటీవల ప్రకటించిన శాసనసభ స్థానాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాదాపు 40 సీట్లను బీసీ కేటాయించడం దేశ చరిత్రలోనే మచ్చు తునక అన్నారు. అంతేకాకుండా గత ఐదు సంవత్సరాలలో బీసీలైన నాయీ బ్రాహ్మణులకు ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలను చేయూతనందిచ్చారన్నారు. అలాగే కుల వృత్తుల నిర్వహిస్తున్న వారికి 150 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందించారన్నారు. రాష్ట్రంలో బీసీ కులాలతోపాటు నాయీ బ్రాహ్మణులకు ప్రయోజనం చేకూర్చిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు. మే నెలలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కోట మండలంలోని నాయీ బ్రాహ్మణులు అందరూ ఐక్యతగా ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బీసీలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముబీన్, భాషా, ఉప సర్పంచ్ భాస్కర్, యాకసిరి మధుసూదన్‌రావు, టి.కోటేశ్వరరావు, లేపూరి శ్రీనివాసులు, కొత్తపట్నం దయాకర్, కోట శివయ్య,శరవణ పాల్గొన్నారు.



## ప్రభుత్వ వాణిజ్య స్థలాల్లో
# రాజకీయ ప్రకటనలు అనుమతించకండి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మెజర్‌న్యూస్:** ప్రభుత్వ, రంగ సంస్థల ప్రాంగణాల్లోన్ని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హెూర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించ వద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం విజయవాడ నుండి అన్ని జిల్లా, జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లోన్ని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హెూర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించ వద్దని జిల్లా ఎన్నికల అధికారులకు చూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుపరిచే అంశానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వున్నందున నూతన అనుమతులను ఏమాత్రం ఇవ్వద్దని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. బోర్డర్ చెక్ పోస్ట్ ల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరచడం, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియోగించడం, సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల సకాలంలో పరిష్కరించడం తదితర అంశాలను ఈ సమావేశంలో ఆయన సమీక్షిస్తున్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి జిల్లా లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరచడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పిఓలు, ఏపీలకు మొదటి విడతగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షన్మోహన్



## ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలి
- జిల్లాలో అక్రమ మద్యం నిల్వలుపై ఆకస్మిక దాడులు చేసి సీజ్ చేయాలి
- లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవు
- జిల్లా సెబ్ అధికారుల సమావేశంలో ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సెబ్ అధికారులు అప్రమత్తంగా ఉంటు ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ, జిల్లా సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర కలసి పోలీసు అతిథి గృహం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సెబ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రస్తుతం అమలు చేస్తున్న ఎన్ఫోర్స్‌మెంట్ విధుల గురించి ఆరా తీశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో నాటు సారా, గంజాయి, అక్రమ మద్యం నిల్వలను గుర్తించి ఆకస్మికంగా దాడులు జరిపి సీజ్ చేయాలని అధికారులు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అధికారులు కట్టుబడి విధులు నిర్వహించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలను ప్రలోభ పెట్టె మద్యం, ఇతర ఉచితాలు దంపును గుర్తించి సీజర్ లను పెంచాలని, అందుకు పాటించవలసిన కార్యాచరణను ఎస్పీ వివరించారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలను విజయవంతంగా చేపట్టాలని సెబ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సెబ్ రాజేంద్ర, ఎన్ఫోర్స్మెంట్స్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ రమేష్, జిల్లా సెబ్ అధికారులు పాల్గొన్నారు.

# కోడ్ ఉల్లంఘనపై ఎమ్మెల్యేకి షోకాజ్ నోటీసు : ఆర్‌డిఓ

**గంగవరం, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై పలమనేరు ఎమ్మెల్యేకి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆర్డీవో మనోజ్ రెడ్డి వెల్ల డించారు. మంగళవారం పలమనేరు పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాల యంలో డిఎస్పి మహేశ్వర్ రెడ్డితో కలిసి ఆర్డీవో విలేకరుల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని 22 సెంటర్లలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల వద్ద ఎమ్మెల్యే ఫొటో ఉన్న రైటింగ్ ప్యాడ్‌లు ఉండటంతో ముందస్తు సమాచారంతో పలమనేరు అర్బన్, రూరల్ మండలంలోని పరీక్ష కేం ద్రాల వద్ద తనిఖీ చేసి ప్యాడ్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలాగే నియోజక వర్గంలోని గంగవరం, పెద్దపంజాని, బైరెడ్డిపల్లి, వి.కోట మండలాలలో పరీక్ష కేంద్రాలలో తమ సిబ్బంది తనిఖీ చేసి ఎమ్మెల్యే ఫొటో ఉన్న ప్యాడ్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ప్యాడ్‌లను విద్యార్థులకు ఎవరు ఇచ్చారు, ఎక్కడ నుంచి వచ్చాయి. అనే కోణంలో గుర్తు తెలియని వ్యక్తులపై వి.కోట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ కేసు దర్యాప్తు చేసిన వివరాలు ఎమ్మెల్యే ఇచ్చే రిపోర్టు పై అధికారులకు అందిస్తామన్నారు. అదేవిధంగా ఐదు మండలాల్లోని ఎంఈఓలకు ఎగ్జామ్ సూపర్వైజర్లకు మెమోతో పాటు తగు సూచనలు జాగ్రత్తలు ఇవ్వడం జరిగిందని, ఇలాంటి ప్యాడ్‌లను పరీక్ష కేంద్రంలోనికి అనుమతి ఇవ్వరాదని తెలిపామన్నారు.




# టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా సి.ఆర్.రాజన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా సి.ఆర్.రాజన్ నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు మంగళవారం ఉత్తర్వు లు జారీ చేశారు. తిరుపతి జిల్లా తిరుచానూరుకు చెందిన సిఆర్ రాజన్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా క్రియా శీలకంగా విధులు నిర్వహించడంతోపాటు చిత్తూరు జిల్లా తెలుగు దేశం నాయకులతో పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేయడంతో జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా తెలుగుదేశం నాయ కులు కార్యకర్తలు సిఆర్ రాజన్‌కు శుభాకాంక్షలు తెలియ జేశారు.



# ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులపై వేటు : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కాంట్రా క్ట్ ఉద్యోగులుగా ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన కారణంగా గుడిపల్లి మండలం చీకటపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఎం వెంకటేష్, కుప్పం మండలం టెక్నికల్ అసిస్టెంట్ జి.మురగేష్‌లను విధుల నుండి పూర్తిగా తొలగిస్తు న్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఘనంగా డాక్టర్ మోహన్ బాబు జన్మదిన వేడుకలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రముఖ సినీనటుడు, మోహన్ బాబు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ మోహన్‌బాబు జన్మ దిన వేడుకలు మండలంలోని రంగంపేట మోహన్‌బాబు యూనివర్సిటీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి డాక్టర్ మోహన్ బాబు అభిమానులకు పంచిపెట్టారు. సినీ ప్రముఖులు ప్రము ఖ దర్శకులు, నిర్మాతలు, సినీ ప్రముఖులు ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మోహన్ బాబు యూనివర్సిటీలో అధ్యాపకులు విద్యార్థులు 500 మం ది రక్తదానం చేశారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమెంద్రకుమార్ రెడ్డి, కొటాల చంద్రశేఖర్ రెడ్డి, బోస్ చంద్రారెడ్డి, పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చి పుట్టినరోజు సందర్భంగా ఘన సత్కారాలు నిర్వహిం చారు. అనంతరం మోహన్ బాబు కుటుంబ సభ్యులు మంచి నిర్మల, విష్ణువర్ధన్ బాబు, మనోజ్ కుమార్, లక్ష్మి తదితరులు కలసి మోహన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆహ్లాదకరంగా నృత్యం చేశారు. మోహన్ బాబు జన్మదినోత్స వం సందర్భంగా శ్రీ విద్యానికేతన్ లో సాంస్కృతిక కార్యక్ర మాల్లో అంబరాన్నంటాయి. కార్యక్రమంలో మోహన్ బాబు, కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖు లు, శ్రీ విద్యా నికేతన్ విద్యా సంస్థల అధికారులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

**మోహన్ బాబుకు అభిమానుల సన్మానం:** మోహన్ బాబును అభిమానులు ఘనంగా సన్మానించారు. మోహన్ బాబు జన్మ దినం సందర్భంగా మంచు యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో అభిమానులు పుష్పగుచ్ఛం అం దజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి, మోమెంటో అంద జేశారు. అనంతరం అభిమానుల ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలు మూలల నుంచి అభిమానులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘ నాయకులు, సెలవకుమార్, రమణ, మురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## గడ్డివామి దగ్ధం



**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాఘ వాపురం గ్రామంలో శ్రీరామ్ రమణయ్య అనే రైతుకు చెందిన గడ్డివామి మంగళవారం దగ్ధ మైంది. 5 ఎకరాల చెందిన 150 మోపులు గడ్డి వామి తగలబడిపోయింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేసింది. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో భారీ ఆస్తి నష్టం ప్రాణ నష్టం నివారించగలిగారు.

## వేసవి తాపం తీరుస్తున్న కొబ్బరి బోండాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో ఎండలు దంచికొడుతున్నాయి. ప్రజలు ఎండతీవ్రతకు శీతల పాణీయాల వైపు చూడకుండా చల్లని కొబ్బరి బోండాల వైపు చూస్తున్నారు. ఈ కొబ్బరి బోండాల వలన ఇటు వేసవి తాపం అటు ఆరోగ్యం రెండింటికి మేలు చేస్తాయి. ఒకప్పుడు పట్టణంలో ఎవరికైనా నీరసమైతే కొబ్బరి బోండాలు కావాలంటే వెతికి వెతికి పట్టుకోవల్సి వచ్చేది. ప్రస్తుతం దాదాపు నాలుగైదు అంగళ్ళు ఉండటమే కాకుండా ద్విచక్ర వాహనాల పైన పెట్టుకొని అమ్ముతున్నారు.

# చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే హేమలత

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత, ఆమె కుమార్తె సత్యవేడు టిడిపి ఇంచార్జ్ హెలెన్ టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడును కలిశారు. సత్యవేడు నియోజకవర్గంలో టిడిపి తాజా పరిస్థితి, గతంలో తమకు పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీలను వారు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. పార్టీకి విధేయతగా, అన్ని కార్యక్రమాలు సక్రమంగా చేసుకుపోతున్న తమకు పార్టీ అభ్యర్థిత్వం విషయంలో న్యాయం చేయాలని చంద్రబాబును వారు కోరినట్లు సమాచారం. మరోసారి గ్రౌండ్ లెవెల్ రిపోర్ట్ తెచ్చుకొని తప్పకుండా న్యాయం చేస్తామని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఎది ఎమైనా గత ఒకటిన్నర సంవత్సరంలో మాజీ ఎమ్మెల్యే హేమలత హెలెన్ టీడీపీ పార్టీ కార్యక్రమాలను నియోజవర్గ స్థాయిలో ఎన్నో ఆటు పోట్ల నడుమ నిర్వహించటం గమనర్హం. అందులోనూ ఆ పార్టీలోని కొందరు నాయకులు,కార్యకర్తలు సహకరించక పోయినా వారు వారందరినీ ఏక తాటిపై తీసుకురావటానికి చాలానే కృషి చేశారు.కానీ వీరి విషయంలో పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఏ విధమైన నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.



## ఎయిడెడ్ పాఠశాలలో ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు పట్టణం పల్లపు వీధిలోని ఎయిడెడ్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఆరోగ్య సురక్ష రెండో విడత కార్య క్రమానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది. మంగళవారం గ్రామ సచివాలయ మూడవ పరిధికి సంబంధించి ఎయిడెడ్ పాఠశాల ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన ఆరోగ్య సు రక్ష క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ గుణశేఖర్ మాట్లా డుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదరోగులకు వైద్య చికిత్స అందుతుందన్నారు.ఈ క్యాంపులో సాధారణ వైద్యులతో పాటు ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.క్యాంపుకు వస్తున్న ప్రతి రోగికి బిపి, షుగర్,హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నట్టు చెప్పారు.దీంతోపాటు కంటి వైద్య శిబిరాలు ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హైలెట్గా నిలిచిందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సురక్ష మొదటి విడత కార్యక్రమంలో వేలాది మంది రోగులకు వైద్య చికిత్స అందించడంతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరి గిందన్నారు.ఈ నేపథ్యంలోనే ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.ప్రజలు కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కాగా ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపులో పాల్గొన్న రోగులను దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ గుణశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులు గైనకాలజిస్ట్ రాజేశ్వరి,ఆర్థోపెడియాస్ మానస తదితరుల బృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో క్యాంపుకు 330 మంది రోగులు రాగా మహిళలు 179 పురుషులు 151 విద్యార్థులు 16 మంది,మరో 7 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ క్రమంలో రోగులకు ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం, పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్ రోగులకు మందులను అందించారు.ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్సీ ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం,ఫార్మాసిస్టు భార్గవి,ఏఎన్ఎం లావణ్య,పలువురు ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.



## వాకాడు గొల్లపాలెంకు ప్రముఖులు రాక



**వాకాడు మేజర్‌న్యూస్ :** గొల్లపాలెం గ్రామంలో వైకాపా సీనియర్ నాయకుడు పాపారెడ్డి సుబ్రమణ్యం రెడ్డికి బుధవారం ఉత్తర క్రియలు జరగనున్న సందర్భంగా పలువురు ప్రము ఖులు రానున్నారని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంగళవారం వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి తెలిపారు. వాకాడు గొల్లపాలెం గ్రామంలో దివంగత పాపారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి కి నివాళులు అర్పించి, ఉత్తర క్రియల్లో పాల్గొనేందుకుపార్టీలకు అతీతంగా ప్రముఖ రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, సినిమా ప్రముఖులు వివిధ రంగాల్లో ఉన్న వారు,అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, చుట్టు ప్రక్క ప్రజలు రానున్నారు. ఇప్పటికే పలువురు పరామర్శించి, ఓదార్చి, మనోధైర్యం నింపి ఉన్నారు. జరగబోయే ఉత్తర క్రియల లోను వారు పాల్గొనపోతున్నారు. మరోసారి వాకాడు గొల్లపాలెం ప్రముఖులతో కిట కిట లాడబోతున్నది.

# ఘనంగా మోహన్ బాబు యూనివర్శిటీ 32వ వార్షికోత్సవ వేడుకలు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం రంగంపేటలోని శ్రీ మోహన్ బాబు యూనివర్శిటీలో మంగళవారం 32వ వార్షికోత్సవం జరిగింది. ఈసందర్భంగా ప్రముఖ సీని నటులు మోహల్ లాల్, ముకేష్ రుషి, డాక్టర్ మోహన్ బాబు, మంచు విష్ణు, మంచు మనోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం విద్యర్థులు అథిదులు పలు అవార్డులు అందజేశారు. శ్రీమోహన్ బాబు యూనివర్సిటీలో 32 వార్షికోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్బంగా విశ్వవిద్యాలయం కులపతి డాక్టర్ మోహన్ బాబు, ముఖ్య అథిదులు మోహన్ లాల్, ముకేష్ రుషి, తన కుటుంబ సభ్యులతో కలసి జ్యోతిప్రజలన చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నటుడు ప్రొడ్యూసర్ మోహన్లాల్ ను సినీ నటుడు మోహన్ బాబు, మంచి విష్ణు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ, మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో దేశంలో అన్ని విశ్వవిద్యాలయాలతో పోటి పడుతొందని చెప్పారు. మోహన్ బాబు 500 సినిమాల్లో నటించి మంచి పేరు సంపాదించుకున్నారని చెప్పారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మోహన్ బాబు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మంచు విష్ణు మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీ సంవత్సరం 25 శాతం ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. 7123 మంది విద్యార్థులకు ఉచిత

**- పాల్గొన్న సీని ప్రముఖులు**
**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**- ప్రతి విద్యార్థి డైనమిక్‌గా ఎదగాలి : ముకేష్ రుషి**
**- ఓటు డబ్బుకు అమ్ముకోవద్దు : మంచు మనోజ్**

విద్య వల్ల ఉపశమనం లబిస్తుందన్నారు. భక్తకన్నప్ప షూటింగ్ లో మోహన్ లాల్ తో కలసి నటించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం విశ్వవిద్యాలయం చాన్స్ లర్ మోహన్ బాబు మాట్లాడుతూ అందుకే జీవితంలో మర్చిపోలేని విషయం మళ్లీ అల్లుడుగారు నుంచి ప్రారంభమైంది నా జీవితం అని తెలిపారు. సినీ చరిత్రలో మోహన్లాల్ వంటి సినీ నటుడు లేడని చెప్పారు. మనిషి మనిషిపై వ్యామోహం ఉండకూడదని, ఇచ్చిన దానముకు ప్రతిఫలం ఆశించకుండా ఉండాలని అనేది కాశికి వెళ్ళితే వదలాలని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయ విభాగాధితులు గత సంవత్సరం సాధించిన విజయాలు, తమ విభాగాలలో విద్య గురించి వివరించారు. ముఖ్య అథిదులు పలు మోమోరియల్ అవార్డులు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అందజేశారు. ఈసందర్బంగా ముకేష్ రుషి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి డైనమిక్ లా ఎదగాలని, అప్పుడే తను అనుకున్నది సాధించగలుగుతారని వెల్లడించారు. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రతి ఒక్కరు తమ విద్యా, వ్యక్తి గత పనులతో పాటు, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. మనం ఎంత ఘనత సాధించాలన్న ఆరోగ్యం ప్రథమం అని వెల్లడించారు.

**ఓటును డబ్బుకు అమ్ముకోవద్దు...**

త్వరలో జరుగుతున్న ఎన్నికల్లో మనం ఓటును అమ్ముకోవద్దని మనకు మేలు చేసేవారికి ఓటు వేయాలని సినీ నటుడు మంచు మనోజ్‌కుమార్ అన్నారు . వార్షికోత్సవంలో ఆయన మాట్లాడుతూ మానాన్నకు నేను ఏమి ఇచ్చిన తక్కువే అని, ఆయన కోసం ప్రాణానయునా ఇచ్చేందుకు సిద్ధమన్నారు. మనుషులంతా ఒక్కటే అని, ప్రతి ఒక్కరూ తమకు తాను అనుకొకుండా, అందరితో కలసి ఉండాలన్నారు. ఎన్నికలు వస్తున్నాయని, ఓటును డబ్బుకు అముకోకూడదని వెల్లడించారు. మనతో అనునిత్యం ఎవ్వరున్నారని, ఎలప్పుడు మనలను ఆదుకునేది ఎవ్వరనే విషయాన్ని గుర్తుపెట్టుకోని ఓటు చేయాలన్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సాయం చేసే వారికే ఓటేసి ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ వార్షికోత్సవంలో శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను బలపరచాలి

## బీసే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసిన శంకరరావు పిలుపు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**సామాజిక న్యాయం లక్ష్యంగా పోటీ చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీ అభ్యర్థుల్ని బలసరిచి తద్వారా బహుజనుల హక్కు ల సాధన కోసం బీసీలందరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శం కరరావు పిలుపు నిచ్చారు. మంగళ వారం ప్రెస్ క్లబ్లో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అత్య ధిక శాతం ఉన్న వెనుకబడిన వర్గాల హక్కుల సాధనలో పాలకులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారన్నారు. దేశ ంలో బీసీల కుల గణన చేపట్టాలని, జనాభా ప్రాతిపదికన వారికి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టినా ఇందులో ఓబీసీల వాటా ఎంత అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం స్పష్టత చేయక నాన్చుడి ధోరణి అవలంభిస్తోందన్నారు. కొన్ని పార్టీలు మాయ మాటలతో బీసీలను మభ్యపెడుతూ దగా చేస్తు న్నాయన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో స్వత ంత్ర ప్రతిపత్తితో పోటీ చేస్తున్న భావ సారుప్యత కలిగిన అభ్యర్థులను బీసీ సంక్షేమ సంఘం బలపరుస్తోందని తెలిపారు. వీరి బలపరచయడం ద్వారా సామాజిక న్యా య సాధనలో బీసీలందరూ భాగస్వాములు కావాలని ఆ యన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచారి, ఉపాధ్యక్షుడు మధు ఆచారి, గణేష్, మహేష్ యాదవ, వినోద్ గౌడ్, పొలకల సుబ్రమణ్యం, జి.ద్వారక శ్రీను పాల్గొన్నారు.

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన అలిపిరి పోలీసులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**సార్వత్రిక ఎ న్నికలు నేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక పో లింగ్ కేంద్రాల పరిధిలో కేంద్ర సాయుధ బలగా లతో కలసి అలిపిరి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ మంగళ వారం నిర్వహించారు.జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుపతి డిఎస్పి సురేంద్ర రెడ్డి, అలిపిరి సిఐ రామచ ంద్రారెడ్డి ఆధ్వర్యంలో కపిలతీర్థం, అన్నా రావు సర్కిల్, వరదరాజనగర్, సుబ్బారెడ్డి నగర్ ప్రాంతాల పరిధిలో ఉన్న క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, ఓటర్లను చైతన్యవ ంతులు చేసేందుకు కేంద్ర సాయుధ బలగాలతో క వాతు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలి పిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## తగ్గువారిపల్లి పంచాయతీ దినసరి సంత ఆదాయం రూ 500,5000

బంగారుపాళ్యం. మేజర్న్యూస్ బంగారుపాళ్యం మండలంలోని తగ్గువారిపల్లి గ్రామపంచాయతీ వారపు సంత 1-4-2024 నుండి 3-3-2025 వరకు దినసరి సంత వేలం ద్వారా పంచాయతీకి ఆదాయం 505000రూ వచ్చినట్లు స్థానిక సర్పంచి వాణిప్రియ, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలు గతము కంటే 2024లో ఎక్కువ ఆదాయం వచ్చినట్లు తెలిపారు.




## గణేశ్వరపురంలో వైసిపికి గట్టి దెబ్బ

**- పంచాయతీ కన్వీనర్ బాబు నాయుడు రాజీనామా**

**- నేడు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటన**

**రామచంద్రపురం,మేజర్న్యూస్:**రామచంద్రాపురం మండలంలోని గణేశ్వరపురం పంచాయతీలో వైసి పికి గట్టి షాక్ తగిలింది. పంచా యతీ కన్వీనర్ కందల బాబు నా యుడు మంగళవారం తన పదవితో పాటు వైసిపికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ పార్టీలో ఇమడలేక పార్టీకి రా జీనామా చేస్తున్నట్లు చెప్పారు.బుధ వారం తన అనుచరులతో కలిసి చ ర్చిఃచి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటన చేయనున్నట్లు తెలిపా రు.ఇప్పటివరకు తనకు సహకరించిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో బుధవారంతెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్న్యూస్:**కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవ త శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మ వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆ లయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహి ంచారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోహన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన సునీల్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:**ప్రముఖ హీరో, పద్మశ్రీ మంచు మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా మంచు యువసేన రాష్ట్ర అధ్యక్షులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి మోహన్ బాబును కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విద్యానికేతన్ విద్యాసంస్థల్లో మోహన్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ చక్రవర్తి, ఏర్పా టుచేసిన భారీ కేకును కట్ చేసి అభిమానులకు అందజేశారు. అనంతరం సునీల్, అభిమానులుతో కలిసి ఘనంగా సత్కరిం చారు. మంచు యువసేన ఆధ్వర్యంలో సునీల్ చక్రవర్తి నిర్వహి స్తున్న అనేక సేవా కార్యక్రమాలను మోహన్ బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెల్వ కుమార్, రమణ, మురళి, కృష్ణ, రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రచారంలో పాల్గొన్న వాలంటరీపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు

**కార్వేటినగరం, మేజర్న్యూస్:**కార్వేటినగరం మండలం సురేంద్రన గరం పంచాయతీలో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి కృపా లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా కార్వేటి నగరం మేజర్ పంచాయతీ చెందిన ముస్లిం కాలనీకి చెందిన రఫీ అనే వాలంటీర్ ఎన్నికల ప్ర చారంలో పాల్గొని, ప్రత్యక్షంగా వైఎస్ఆర్సిపి పార్టీకి వైఎస్ఆర్సి పార్టీకి మద్దతు పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత నియమి ంపబడ్డ ఒక వాలంటీర్ ఈ విధంగా వైఎస్ఆర్సిపి పార్టీకి మద్దతు పలకడం ఎంతవరకు సమంజసం. తమరు దయవుంచి రఫీ అనే వాలంటీర్ను ఉద్యోగం నుంచి తొలగించాలని కోరుచున్నాము. జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు శోభన్ బాబు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు.

